


# తారుమారు

సి.హెచ్.వి.ఎస్.బ్రహ్మానందరావు

సుబ్బారావు వారం రోజుల క్యాంప్ ముగించు కుని విజయ వాడ వెళ్ళటానికి ట్రైన్ ఏం ఉందో అని రైల్వే స్టేషన్‌కి ఫోన్ చేశాడు. విజయవాడ వెళ్ళే గోదావరి ఎక్స్‌ప్రెస్ అరగంటలో బయలుదేరటానికి రెడీగా ఉందని చెప్పటంతో హడావుడిగా సూట్‌కేస్ సర్ది హోటల్ రూమ్ ఖాళీ చేసి రిసెప్షన్ కౌంటర్లో బిల్లు పే చేసి బయటకి వచ్చి అటుగా వెళ్తున్న ఆటోని పిల్చి ఎక్కి స్టేషన్‌కి పోనీయమన్నాడు. ఆటో పది నిమిషాలలో స్టేషన్ ముందు ఆగింది. ఆటో అతనికి డబ్బులిచ్చి టిక్కెట్ కౌంటర్లో విజయవాడకి టిక్కెట్ తీసుకొని ఎంక్వయిరీలో బండి ఏ ప్లాట్‌ఫాం మీద ఉందో కనుక్కొని... అదరా బాదరా మూడో నెంబర్ ప్లాట్‌ఫాం దగ్గరకి వచ్చాడు. అక్కడ టి.సిని పట్టుకొని రిజర్వేషన్ సంపాదించాడు. ఎదురుగా బుక్‌స్టాల్ కనపడింది. వెంటనే ఓ పత్రిక కొనుక్కొని బెర్త్ నెంబర్ బోగి చూసుకొని ఎక్కి తన బెర్త్‌లో కూర్చున్నాడు.

సుబ్బారావుకి పెళ్ళయి మూడునెలలే అయింది. ఈ మూడు నెలల్లో భార్య సుందరితో పట్టుమని పదిరోజులు కాపురం చెయ్యలేదు. శృంగారంలో రుచులు అనుభవించలేదు. విందు భోజనం ఎదురుగా పెట్టి అది తినొద్దు అంటే ఎంత బాధకలుగుతుందో అంతకు వందరెట్లు బాధపడుతున్నాడు సుబ్బారావు. అసలు శృంగారం గురించి తెలియకపోతే ఏమీ ఉండదు. రుచి చూశాక పదే పదే కావాలనిపిస్తుంది. కానీ బాస్ చండశాసనుడు... అయ్యో! సుబ్బారావుకి కొత్తగా పెళ్ళయింది. అతనికి ఏవో కోరికలుంటాయి. పెళ్ళాం మీద మోజు ఉంటుంది. ఆ క్యాంప్‌లు ఇంకెవరికన్నా వేద్దాంలే అనుకోడు. పైగా ఎత్తు పళ్ళు కనపడేటట్లు వెకిలిగా నవ్వుతూ... చూడు సుబ్బారావు! నువు పనిలో చూపే సిన్సియారిటి నాకు తెగ నచ్చేస్తుంది అనుకో! నీలాంటి వాళ్ళు ఉంటే నాలాంటివాళ్ళు హాయిగా కాలుమీద కాలేసుకుని... గుండె మీద చెయ్యేసుకుని నిబ్బరంగా ఉండొచ్చు. మన స్టాఫ్‌లో నువ్వంటేనే నాకిష్టం... మిగిలిన వాళ్ళంతా నిద్రపోతు సిగ్గు లేకుండా ఫస్ట్‌కి జీతాలు తీసుకొని పోతుం టారు. అలాంటివారివల్ల... మనలా సిన్సియర్‌గా పనిచేసేవాళ్ళకి కూడా చెడ్డపేరు వస్తుంది. అందువలనే నువ్వంటే నాకు అభిమానం" అని వెధవ పొగడ్తలతో ముంచేస్తాడు.

ఇక ఎంత మనం లోపల తిట్టుకున్నా పైకి ఇకిలిస్తు "సరే సార్" అని బయటికి వచ్చేస్తాం.

ఈ సారి క్యాంప్‌కి వచ్చేటప్పుడు సుందరితో చెప్పాడు.

సాధ్యమైనంతవరకు క్యాంప్ తొందరగా ముగించుకుని వస్తాను అని అందుకే క్యాంప్ అవ గానే ఎటు వెళ్ళకుండా తిన్నగా హోటల్‌కి వచ్చి రూము ఖాళీ చేసి వచ్చి రైల్లో పడ్డాడు.... ఎంత లేద న్నా 6 గంటల ప్రయాణం... క్షణమొక యుగంలా నడుస్తోంది... టైంపాస్ అవుతుందని పత్రిక చేతి లోకి తీసుకొని పేజీలు తిప్పుతున్నాడు కానీ ప్రతిపే జీలో సుందరి చిరునవ్వులు సాక్షాత్కరిస్తుంటే మనసు సుందరి కోసం పరుగులు పెడుతోంది. సుందరి ధ్యాసలో ఉన్న సుబ్బారావుకి తన ఎదురు గాఉన్న బెర్త్ దగ్గరకి అప్పుడే ఒక మెరుపు తీగ వచ్చి సూట్‌కేసు సుబ్బారావు సూట్‌కేసు పక్కన పెట్టి కూర్చోవటం గమనించలేదు.

ఆ మెరుపుతీగ సుబ్బారావుని అతని చేతిలో ఉన్న పత్రికను చూసింది. అతను పత్రిక చదవటం లేదని తెలుసుకొంది.


"ఎక్స్‌క్యూజ్‌మీ, ఆ పత్రిక ఒకసారి ఇస్తారా! చూసి ఇస్తాను" అంది.

సుబ్బారావు సుంద రిలోకంలో ఉండటంతో... పలకలేదు... ఆమె రెండు, మూడు సార్లు అడిగి... ఆ జీవి ఈ లోకంలో లేడని తెలుసుకొని చొరవగా అతని చేతిలోని పత్రిక తీసుకుంది. అయినా సుబ్బారావు వాస్త వంలోకి రాలేదు.

సుందరి చిరునవ్వులు అతడ్ని నిలవ నీయటం లేదు. సుందరి వాలుచూపు అతడి మతిపోగొడుతోంది. సుందరి పేరుకి తగినట్లు అందంగా ఉంటుంది. ఆమె కళ్ళు, ముక్కు, నోరు అన్నీ ముద్దుగా ఉంటాయి. ఆమె మెడ వంపులు ముద్దు పెట్టుకోవాలని, ఉండీలేనట్లున్న ఆమె నడుంని గుప్పెటలో బిగించాలని.. ఆమె ఎదపై తలపెట్టి ఆమె మనసు చెప్పే ఊసులు వినాలని... పట్టుమబ్బులాంటి ఆమె లావణ్య శరీరాన్ని ఒక్కసారైనా స్పర్శించి.... మధురానుభూతి పొందాలని... ఆమె నల్లని కురులలో దాగున్న తెల్లని మల్లెపూల పరిమళాలను ఆస్వాదించాలని... ఆమె లేత బుగ్గలను ముద్దాడాలని ఏవేవో పిచ్చి కోరికలు.. వాటిలో ఇంతవరకు ఏ ఒక్కటి తీరలేదు.

ఆ మెరుపు తీగ సుబ్బారావుని పలకరించబోయి... అది సాధ్యంకాదని తెలిసి పుస్తకం చదవడంలో లీనం అయింది.

పెళ్ళి పీటల మీద పక్క పక్కన కూర్చున్నప్పుడు సుందరి ఎవరూ చూడకుండా సుబ్బారావు తొడ గిల్లింది. సుబ్బారావు కెవ్వుమన్నాడు. మంత్రాలు చదువుతున్న పురోహితుడు ఆ అరుపుకి భయపడి సుబ్బారావుకి దయ్యం పట్టిందేమోనని పారిపోతుంటే... పెళ్ళి కూతురి తండ్రి పారిపోతున్న పురోహితుడ్ని ఆపి...



మండపం దగ్గరకి తీసుకువచ్చాడు. ఏమైంది బాబు! అలా అరిచావు? అని సుబ్బారావుని ప్రశ్నిస్తే... ఏదో కుట్టిందండి అన్నాడు... సుందరి కిసుక్కున నవ్వింది. మొదటిసారిగా సుబ్బారావు చెవిలో అన్నమాట "ముద్దపప్పు" అని.... దానికి సుబ్బారావు ఆమె వేపు గుర్రుగా చూశాడు.

మొదటిరాత్రి సుందరి పాలగ్లాసు తీసుకొని సుబ్బారావు గదిలోకి వెళ్ళింది. తెల్లచీరలో దివి నుండి భువికి దిగిన అప్సరసలా ఉంది సుందరి. సుబ్బారావుకి ఏం చెప్పాలో అర్థం గాక... అలా నిలువు గుడ్లేసుకుని చూస్తూండిపోయాడు. అలా చూడటమేనా చేసేది ఏమైనా ఉందా అంది. దాంతో సుబ్బారావుకి నోటమాట రాలేదు. ఆ రాత్రి సుందరి చొరవ తీసుకొని రెచ్చిపోతుంటే... సుబ్బారావు సుందరి దగ్గర శృంగార పాఠాలు నేర్చుకున్నాడు. రైలు ఒక్క కుదుపులో ఆగటంతో సుబ్బారావు ఈ లోకంలోకి వచ్చి... గబాగబా సూట్‌కేస్ తీసుకొని దిగాడు. వెనకనుండే మెరుపు తీగ పిలుస్తున్నా వినిపించుకోలేదు.

దొరికిన ఆటో పట్టుకొని అడ్రస్ చెప్పి కూర్చున్నాడు. ఆటో పదినిమిషాలకి సుబ్బారావు ఇంటి ముందాగింది. సుబ్బారావు ఆటో అతనికి డబ్బులిచ్చి... గేట్ తీసుకొని లోపలికి వెళ్ళి కాలింగ్ బెల్ నొక్కాడు.

రెండు నిమిషాల తర్వాత సుందరి తలుపు తీసి సుబ్బారావుని చూసింది. సుబ్బారావుని చూసిన సుందరి కళ్ళలో మెరుపు...

సుందరిని చూసిన సుబ్బారావు మొహంలో వెయ్యివోల్టుల విద్యుత్‌కాంతి.

"సుందు! వచ్చేశా! నీకోసం, నీ ప్రేమకోసం..... ఈ వారం రోజులు క్షణం ఒక యుగంలా గడిచింది" అని సుందరిని అమాంతం కౌగలించుకున్నాడు.

"ఆపండి! మహాశయా. తవరు క్యాంప్‌నుండి నాకోసం ఏం తెచ్చారో చూడనివ్వండి" అని సూట్‌కేస్ తాళాలడిగి... సూట్‌కేస్ ఓపెన్ చేసింది. అంతే కెవ్వున అరిచింది.

దాంతో సుబ్బారావు హడలిపోయి....

## ఏం చేయ్యాలి?

'సక్సెస్' వెంటే ఇండస్ట్రీ పరుగులు తీస్తుంది. 'టాలెంట్'తో పనిలేదు. చిన్నప్పట్నించీ ఫ్లడ్ లైట్స్ మధ్య బ్రతికేవాళ్ళం. మరోపని చేయలేం కదా. అందుకే ప్రొడ్యూసరుగా మారాను అంటాడు సురేష్. అయితే ప్రొడ్యూసరుగా 'ముచ్చటగా' మూడే సినిమాలు తీశాడు. ఆ మూడు సినిమాలు ప్రార్థన, భవానీ, శివుడు. ఈ మూడక్షరాల సెంటిమెంటు బెడిసికొట్టింది. అయితే ఇంకేం చెయ్యాలి?

"ఏమైంది సుందు! అలా అరిచావు... ఏ హార్ట్ ఎటాక్ ఉన్నవాడో అయితే గుండాగి చచ్చేవాడు" అన్నాడు.

"ఆపండి! మీ పరిహాసాలు, మీ అసలు రంగు ఇప్పటికి బయటపడింది. క్యాంప్‌ల పేరున... ఊళ్ళు పట్టుకు ఎందుకు తిరుగుతున్నారో ఇప్పుడు తెలిసింది. చెప్పండి! ఎవరితో తిరుగుతున్నారు... అమ్మో! నాముందు ఎంత నంగనాచిలా ఉంటారు. ఏమో అనుకున్నాను సరసచక్రవర్తులే" అంది.

"ఏమిటి సుందు! నువ్వు మాట్లాడేది ఒక్కటి అర్థం కావటంలేదు. ఓహో! ఇదొక నాటకమా! ఈ సూట్‌కేస్ చూడండి! మీకే తెలుస్తుంది. అమ్మో! అమ్మో! చీరలు, జాకెట్లు... మీ మొహంమండా! పెట్టికోట్‌లు, అండర్‌వేర్‌లు కూడానా! అని అంటుంటే.."

సుబ్బారావు సూట్‌కేస్ వేపే చూసి షాక్ అయ్యాడు.

సుందు రైలులో సూట్‌కేస్ మారినట్లుంది. నేనలాంటి వాడ్ని కాదు. నన్ను నమ్ము" అన్నాడు ఏడుపు మొహంతో.

ఆపండి! మీ వేషాలు గుట్టురట్టయ్యేసరికి... ప్లేట్ ఫిరాయిస్తున్నారు. ఇంక నేను తట్టుకోలేను.. సుందు.... క్యాంప్ అవ్వగానే... నీమీది ప్రేమతో ఆఘమేఘాలమీద వచ్చాను.. ఇది ఎలా జరిగిందో నాకు అర్థం అవటంలేదు. ఈ లోపల ఫోన్ మోగటంతో సుందరి వెళ్ళి ఫోన్ తీసింది. అటునుండి హలో! సుబ్బారావుగారి ఇల్లేనాండి అనే స్వీట్ వాయిస్ వినపడటంతో...

ఆ....ఆ... సుబ్బారావుగారి ఇల్లే... ఏవమ్మా... తిరిగిన షికార్లు చాలలేదా! ఏకంగా ఇంటికి చేస్తున్నావు.

షికార్లా! ఆ ట్యూబ్‌లైట్‌తోనా! అయ్యో! అదేం మనిషండీ బాబు! అందమైన అమ్మాయిని 6 గంటలసేపు ఎదురుగా పెట్టుకొని మునిపుంగవునిలా తపస్సమాధిలో కూర్చున్న బుద్ధ అవతారంతో షికార్లేంటండీ బాబు! మీరు ఆ ట్యూబ్‌లైట్‌కి ఏమవుతారు.... కొంపతీసి మిసెస్ సుబ్బారావా!

"కొంపదీయకుండానే మిసెస్ సుబ్బారావుని. ఇంతకీ సూట్‌కేస్ నీదేనా.. అనవసరంగా ఆయన్ని అనుమానించాను.

"అనుమానమా? ఆయనమీదా? చూడండి! మీరు చాలా అదృష్టవంతులు. ఆయన ప్రయాణం చేసిన ఆరుగంటలలో ఆయన ధ్యాస మీమీదే! చివరికి స్టేషన్లో దిగినప్పుడు కూడా ఎన్నిసార్లు పిలిచినా వెళ్ళిపోయారు. అడ్రస్ చెపితే మీ సూట్‌కేస్ ఇచ్చి నాది తీసుకెళతాను అంది.

టక్! అని ఆనందంగా అడ్రెస్ చెప్పి ఫోన్ పెట్టేసింది.

"సారీ అండీ! మీరు ముద్దపప్పు అని తెలిసికూడా అనవరంగా అనుమానించాను. ఆ అమ్మాయి ఎవరోగాని మిమ్మల్ని ట్యూబ్‌లైట్ అని పేరు పెట్టేసింది." అంది సుబ్బారావు గుండెలో ఒదిగిపోతూ...

ఇప్పటికే చాలా టైం వేస్టయ్యింది. ఇంక తిన్నగా బెడ్రూంలోకి పట్ ... అని అమాంతం ఎత్తి బెడ్రూంలోకి తీసుకెళ్ళి బెడ్ మీద పడేశాడు.

ఆమె కిలకిలా నవ్వుతూ... అమ్మ గ్రంథసాంగులే... అని రెండు చేతులు చాచింది.

❋

## ఉన్నమాటంటే ఉలుకెందుకు?

నేనున్నమాటే అంటాను. అంతా భుజాలు తడుముకుంటారు. వ్యభిచారం, వ్యభిచారం అంటారేంటీ? కేరక్టరంటారేంటి? అసలు కేరక్టరంటే ఏంటి?

ఇండస్ట్రీలో ఎంతమందికుంది? పోనీ మన చుట్టూ ఉన్న సభ్య సమాజంలో ఎంతమందికుంది? ఈ ప్రశ్నల్లో వాస్తవమెంతుందో మీ అందరికీ తెలుసు మరి ఉన్న మాటంటే ఉలుకెందుకు? అంటోంది సోనాలి బింద్రే.

